కవిత్వం

# విహారి

## *The Song Of The Unborn Voice*

శ్రీసుధ మోదుగు

VVIT
VASIREDDY VENKATADRI
INSTITUTE OF TECHNOLOGY

# Vihari

Poetry Anthology

By
**Srisudha Modugu**

©Author
sudhamodugu@gmail.com

Published by
**VVIT**
Namburu, Guntur Dt.

VVIT Book Series No. 5

Published on
8 December 2019

Copies
**1000**

Price : **Rs. 95/-**

Sole Distribution :
**Sahithi Prachuranalu**
33-22-2, Chandram Building,
C.R. Road, Chuttugunta,
Vijayawada - 4
Ph : 0866-2436642 / 43

Printed at
**SriSri Printers**
Vijayawada - 520002
Cell: 9490634849

# ప్రేరణ

ఎవరో సన్నగా కదిలినట్లనిపించింది
చిన్నగాలి పెదాలపై వీచి
నాలుగుచినుకులు మెరుపులా కురిసెళ్లాయి

ఒక్కసారిగా మట్టివాసన అద్భుతంగా చుట్టుకుంది
ఎంతగా ఎండిపోయి ఉన్నాయో పెదాలు
పులకరించి పరవశించి నవ్వుకున్నాయి

మట్టిని ఎంతగా ప్రేమిస్తామో ఎప్పుడూ తెలీదు

అది బీటలు బారి పగుళ్ళిచ్చి శపించినా
చిత్తడై బురదై చిందులేసి తిట్టిపోసినా
మల్లెలంత మృదువుగా మత్తుగా హత్తుకున్నా
ఎందుకో ఎప్పుడూ విసుగురాదు

ఆకాశం అనన్యం అని ఒప్పుకుంటా కానీ
ఎన్ని చినుకులనైనా రహస్యంగా దాచుకొనే
మట్టంటే ప్రాణమే అనిపిస్తది

'You know, The soul of earth is the essence of life'

# Unassuming

How is your day?
ఒక్కోసారి అతిచల్లగా
మరోసారి భరించలేని వేడిగా
ఏదీ మొదలవ్వని కాలంలా
దిక్కూ మొక్కూ లేని రోజులు
It's just out of tune

How are you doing?
విదిలించబడకుండా విడగొట్టబడకుండా
విసిరేసి విసిగించబడని ఇష్టాలతో
విషాదంతో ఆనందంతో అజ్ఞానంతో
అంతూపొంతూ లేని లోతుల్లో
Still you could hear a pin drop

How is your life so far?
తేల్చబడని తేలిపోయిన ప్రవాహాల్లో
తెగిపడి తెరిపినపడ్డ వానలో
చంచల అనాకార హృదయంతో
ఒడ్డునపడ్డ చేపని లాక్కెళ్ళిన అలలా
Sometimes, it's an unknown experiment

# Strange

ఎవరో పత్తిని పండించారు
ఎవరెవరో నూలుని వడికి
దారాలు చేసి తాళ్లను పేని
కొండకు వేసి లాగారు
రాత్రింబగళ్లు విచారించారు
కదపలేక పోయామని
They could n`t figure it out that
how big your hurt was

నిర్నిద్రల రాత్రిలో
ఎవరి కలో కరిగి శ్వాసై తగిలి
కొండ తేలికై మబ్బై
తునకలై వెన్నెలై నురగై
ఇంకెవరినో తడిపి కదిలించి వెళ్ళింది
Maybe the air carries the fragrance of your heart

విహారి!
మరిప్పుడిలా అడగకు
ఎవరైతే పత్తిని పండించారో
వాళ్ళు కలగన్నారా లేక శ్వాసించారా అని
I am not sure, you are one of them
or you are the one for me

# Myth

అడవి చెట్ల మధ్యలో కూర్చొని
అద్దాలు చుట్టూ బిగించుకొని
It`s either prohibition or inhibition

నవ్వుతూ నడుస్తుంటే
గాజు పెంకులు
ఎప్పుడూ గుచ్చుకోలేదనుకోకు
You are either blamed or fooled

ఆకుపచ్చని చెట్టని కౌగిలించుకుంటే
దాని వెనుక దాగిన ముళ్ళు
కస్సుమని చేతిలో దిగి రక్తం గేలి చేస్తుంది
It`s neither character nor nature

ఐనా క్రమబద్ధీకరించుకోవడం ఏమిటి
సక్రమ సొరంగాలు తవ్వుకున్నా
కళ్ళలో సూటిగా చూసి మాట్లాడలేని
కాలమొక ఉత్తమ సమాధానం
You are neither be loved nor hated

సుడిగాలిలా ఒక్క క్షణంలో
ప్రపంచాన్ని తిరగేసి జ్ఞానం సంపాదించినా
దమయంతికి నలుడు ఎవరో
కనుక్కొనే తీరిక లేదిప్పుడు .
What in this world
You are trying to find the truth

# Accidental

When you start your car engine
You kick on the accelerator
అచ్చం అలానే ఎగసిపడి
ముందుకు దూకి వెళ్ళాలనుకుంటావు
మనమధ్య పోటెత్తి ఒక నది వెళ్లే ఉంటుంది

You know that
you have to stop at the red light
You still think that`s in orange light
వెళ్లాలా ఆగాలా అని
క్షణంలో వెయ్యోవంతు ఆలోచించేలోగా
అడుగుముందుకు వేసిఉంటావు
ఒకరినొకరం హత్తుకొనేలోగా
ఒక పాట చెరోదారి చేసి వెళ్ళింది

Irrespective of your judgement
You met with an accident
ముందుకు వెళ్లినా వెనక్కి వెళ్లినా
ఏదీ దొరకని మార్గాల్లో
ఒకానొక cul-de-sac లో నిలబడ్డ మనం

నిలవలేక మిగలలేక ఎలాగో బతికిపోతాం

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vihari+Kavita+Samputi**

* * *